రైతులు అధైర్యపడొద్దు : డీఏవో

సర్వేలో మాట్లాడుతున్న డీఏవో పుల్లయ్య

వేంసూరు, ఆగస్టు 29: రైతులెవ్వరూ అధైర్యపడవద్దని, ప్రతిఒక్కరీ ఖాతాల్లో రుణమాఫీ పడేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం కందుకూరులో కుటుంబ నిర్ధారణ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 50,068 రైతు ఖాతాలకు కుటుంబ నిర్ధారణ జరగాల్సి ఉందని, రుణమాఫీపై సందేహాలకు ఏవోలను సంప్రదించాలని సూచించారు. కందుకూరు పీఏసీఎస్‌ను సందర్శించి రుణమాఫీ అయిన రైతులకు వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. సత్తుపల్లి ఏడీఏ శ్రీనివాసరెడ్డి, ఏవో, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

'కుటుంబ సభ్యుల నిర్ధారణ'ను పరిశీలించిన డీఏవో

పెనుబల్లి, ఆగస్టు 29 : మండలంలోని బయ్యన్నగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని గురువారం ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డీ.పుల్లయ్య, సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు రుణమాఫీ విషయంలో ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు కే.నరేశ్, లక్ష్మీభవానీ, నాగరాజు, సీ.హెచ్.బుచ్చిబాబు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా ఎరువులు

సత్తుపల్లి, ఆగస్టు 29 : జిల్లా వ్యాప్తంగా రైతులకు సరిపడా ఎరువులు పుష్కలంగా ఉన్నాయని, ఎరువుల కొరత లేదని జేడీఏ డీ.పుల్లయ్య తెలిపారు. గురువారం మండలంలో జరుగుతున్న రుణమాఫీ కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తాళ్లమడలో జరిగిన సర్వేలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీ సర్వే బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని, సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వచ్చానన్నారు. బ్యాంకుల నుంచి రుణం తీసుకొని రేషన్‌కార్డు లేని రైతులు ఈ సర్వేను ఉపయోగించుకోవాలని సూచించారు. ఏడీఏ బీ.శ్రీనివాసరెడ్డి, ఏవో వై.శ్రీనివాసరావు, ఏఈవోలు సురేశ్, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

మధిర రూరల్: తొర్లపాడులో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి కొంగర శ్రీనివాసరావు

బోనకల్లు, ఆగస్టు 29: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో రేషన్ కార్డు లేని రైతు కుటుంబసభ్యుల నిర్ధారణ సర్వేను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్‌కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో ధ్రువీకరణపత్రంతో పాటు, కుటుంబసభ్యుల ఆధార్, లోన్ అకౌంట్ వివరాలను వ్యవసాయ అధికారులకు అందజేయాలన్నారు. శుక్రవారం బోనకల్లు రైతువేదికలో కుటుంబసభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్హత ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. బంధం రజిత, షేక్ హుస్సేన్ సాహెబ్, రైతులు పాల్గొన్నారు.

మధిర రూరల్, ఆగస్టు 29: మండలంలోని తొర్లపాడు గ్రామంలో రేషన్ కార్డు లేని రైతు కుటుంబసభ్యుల నిర్ధారణ సర్వేను గురువారం చేపట్టారు. వ్యవసాయ అధికారి కొంగర శ్రీవాసరావు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల కుటుంబ వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపించి అర్హులైన రైతులకు రుణమాఫీ అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు బీ అమృత, సీహెచ్ సుష్మ, ప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 29: నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో గురువారం మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్నారన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులను కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు. విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ముల్లంగి శ్రీలత**, W/o **రమేష్**, **వయస్సు** :33సం॥లు, **వృత్తి:** గృహిణి, **నివాసం** : ఇ.నెం.6-9/ఎ, ముగ్గ వెంకటాపురం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, ముగ్గ వెంకటాపురం గ్రామపంచాయితీ ఏరియాలోని పేరువంచ గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము : 249.3చ॥గజముల స్థలము లేదా 208.44 చ॥మీటర్లు, **డాక్యుమెంట్ నెం. : 1261/2024,** నివేశన స్థలము మరియు దానిలో గల ఇంటి నెం.3-85/1 (Assessment No. 288) నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం : 100 చ॥అ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : నాస్యంత స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** దంతేలపల్లి సుందరం గారి స్థలము, **దక్షిణము** : ముల్లంగి కృపానందం గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **తోట నరసింహారావు** S/o **వీలాద్రి**, **వయస్సు** : 33సం॥లు, **వృత్తి:** వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 1-35, అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామపంచాయితీ, అన్నారుగూడెం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 456/ఇ/2/1/1 మింజుమలే, **డాక్యుమెంట్ నెం. : 739/2024,** విస్తీర్ణము :443.58 చ॥గ॥ లకు సమానమగు 370.83 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు**:దారి, **పడమర** : బొమ్మగాని రామనాథం గారి స్థలము, **ఉత్తరం:** గోవిందు శ్రీను గారి స్థలము, **దక్షిణము** : 18 అడుగుల వెడల్పు గల రోడ్డు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

Phone Off : 9121901251
Web : www.mist.edu.in
Email: info@mist.edu.in
MOTHER TERESA INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
AUTONOMOUS
SANKETIKA NAGAR, KOTHURU (V), SATHUPALLY-507303, KHAMMAM DIST. TELANGANA
SPOT ADMISSIONS FOR I-B.TECH
A few seats are available in **CSE, CSM, ECE, EEE, CIVIL & ME.,** Interested candidates qualified / not qualified in TGEAPCET-2024 & who have not taken admission so far need to appear with all Original Certificates on or before **02.09.2024** to our college. Seats will be filled as per the guidelines of Telangana Council of Higher Education.
Dr.C.Hari Krishna
Principal
Mist/Advt/2024, dt.29.08.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

తిరుమలాయపాలెం, ఆగస్టు 29: గ్రామాల్లో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని అజ్మీరతండా, తిప్పారెడ్డిగూడెంలో గురువారం సాయంత్రం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో డెంగీ కేసులు, జ్వరాల తీవ్రతను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. వరద కాల్వలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తిప్పారెడ్డిగూడెంలో గ్రామ పంచాయతీ ఎదుట మురుకినీరు పారుదల లేని సైడు కాల్వను పరిశీలించారు. సైడు కాల్వ పనులను పూర్తిచేసి మురికినీరు పారుదల జరిగేలా చూడాలని సూచించారు. చెరువు మధ్యలో ఉన్న మంచినీటి బావిలో నీరు కలుషిత మవుతుందని ప్రజల విజ్ఞప్తి మేరకు పొలాల గట్లపై నడుచుకుంటు వెళ్లి బావిని పరిశీలించారు. పలువురు రైతులు తమకు రుణమాపి కాలేదని తెలుపగా ఏవో సీతరామరెడ్డితో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుబ్బారావు, మండల వైద్యాధికారి అలివేలు, ఎంపీడీవో సీలార్, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ శాఖను ప్రారంభించిన కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 29: కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని శాఖల కార్యాలయాలు కలెక్టరేట్‌లో ఉన్నందున ఉద్యోగుల సౌకర్యార్థం ఎస్‌బీఐ శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకులో అన్ని రకాల సేవలు అందేలా చూడాలని బ్యాంక్ అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, డీఆర్‌వో రాజేశ్వరి, ఎల్‌డీఎం శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

కలెక్టర్ల వీసీలో ఎస్ఈసీ పార్థసారథి

ఖమ్మం, ఆగస్టు 29: పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) పార్థసారథి ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, ఫొటోలతో కూడిన ఓటరు జాబితాకు రూపకల్పన చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వివిధ జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి గురువారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. బ్యాలెట్ బాక్సులను తనిఖీ చేయాలని, అవసరమైన మరమ్మతులు నిర్వహించాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం నుంచి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టనున్న తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డీఆర్డీవో సన్యాసయ్య, జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఇన్‌చార్జి డీపీవో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను మరువొద్దు..

సత్తుపల్లి టౌన్: గిడుగు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మధిర: మాట్లాడుతున్న అధ్యాపకులు

కొణిజర్ల, ఆగస్టు 29: మనకు జన్మనిచ్చిన మాతృమూర్తిని, మనకు మాట నేర్పిన మాతృభాషను ఎంత ఎత్తుకు ఎదిగినా మరువ వద్దు అని పిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి అన్నారు. గురువారం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగు పలికే పలుకు తీయని తేనెలు వణుకు అన్న శ్రీకృష్ణ దేవరాయల కాలం నుంచి తెలుగు భాషకు వైభవం దక్కిందన్నారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినుకులకు క్రీడా పోటీలు నిర్వహించారు. వైస్‌ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ, సీజీసీ కోఆర్డినేటర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విశ్వశాంతిలో...

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 29 : స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు భాష అభివృద్ధికి పాటుపడిన గిడుగు వెంకటరామ్మూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మ భాష నేర్వలేనప్పుడు ఇతర భాషలు ఎందుకు ఎలా నేర్చుకుంటారని, ఏ భాషకైనా మూలం అమ్మభాష అని, ఆ తర్వాత భాషలని, తెలుగుతో పాటు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆంగ్ల భాష అవసరమని విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శైలజ, మణీ, కిస్టఫర్, రాంబాబు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

వ్యవహారిక భాషకు తొలిఅడుగు 'గిడుగు'

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 29: తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన గిడుగు రామ్మూర్తి జయంతిని నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో డైరక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, పీ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధిర, ఆగస్టు 29: గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి భాషోద్యమకారుడిగా, హేతువాదిగా, రచయితగా, చరిత్రకారుడిగా, సవరణ భాషాలిపి నిర్మాతగా, తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం రవీంద్రారెడ్డి, అర్థశాస్త్ర విభాగాధిపతి జీ అరుణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఇందిర, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పీ సుజాత, షేక్ అఫ్రోజ్, ఎం శ్రీనివాసరావు, మంద అనితకుమారి, మాధురి, వెంకటలక్ష్మి, నాగరాణి, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ విగ్రహాల నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సీపీ

ఖమ్మం, ఆగస్టు 29: గణేశ్ విగ్రహాల నిమజ్జనం కోసం వినియోగించే ఖమ్మం కాల్వొడ్డు మున్నేరు, ఖమ్మం రూరల్ పెద్దతండా మున్నేరు ప్రాంతాలను సీపీ సునీల్‌దత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందీ లేకుండా క్రేన్లు, ఫ్లడ్‌లైట్లు, మార్గాలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలన్నారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. శోభాయాత్ర, నిమజ్జనం వంటివి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాసులు, సీఐలు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఆర్జేసీ ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 29: నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన 2,4వ సెమిస్టర్ ఫలితాల్లో సత్తా చాటారని చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలకు చెందిన విద్యార్థులు బీకాంలో మానస 9.07 జీపీఏ, గోపిక 8.66, శ్రీదివ్య 8.10, బీఎస్సీలో లక్ష్మీనాగసాయి మేఘన 8.29 జీపీఏతో రాణించారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ అలవాల లింగయ్య, అధ్యాపకులు అభినందించారు.

ఆగ్రహారంలో ఉచిత వైద్యశిబిరం

పెనుబల్లి, ఆగస్టు 29 : మండలంలోని అగ్రహారంలో లంకపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సీ.హెచ్.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఆర్‌ఎఫ్‌ఎస్ టీం దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లునొప్పులు, సాధారణ నొప్పులతో బాధపడుతున్న వారికి చికిత్స అందజేశారు. హెచ్‌ఈవో శ్రీనివాస, పీహెచ్‌ఎన్ సుగుణదేవి, సూపర్‌వైజర్ బీ.నాగేశ్వరరావు, బషీరుద్దీన్, పొట్టమ్మ, హెల్త్‌అసిస్టెంట్ కరీముల్లా, రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, సెక్రటరీ నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

తిరుమలాయపాలెం, ఆగస్టు 29: మండలంలోని సుబ్లేడు సమీపంలో పేకాట స్థావరాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సుబ్లేడు సమీపంలోని మూతపడిన గ్రానైట్ క్వారీలో కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్సై జగదీష్, సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2500, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దొంగల అరెస్టు

మధిర రూరల్, ఆగస్టు 29: మండలంలోని నిధానపురం గ్రామంలోని ముత్యాలమ్మ గుడిలో జూన్ 11న జరిగన చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి తెలిపారు. గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆమె మాట్లాడారు. పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వారిని ముద్దాయిలుగా గుర్తించి వారి వద్ద నుంచి ఇత్తడి గంటలు, అమ్మవారి వెండి వడ్డాణం, రూ.3వేలు రికవరీ చేశఋూమన్నారు. నిందితులను కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు

మధిర, ఆగస్టు 29: పట్టణంలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మధిర పట్టణ ఎస్సై సంధ్య హెచ్చరించారు. గురువారం డీసీఎంఎస్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా కట్టడాలు చేపట్టిన స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలానికి సంబంధించిన వివరాలను అధారాలను ఆమె తెలుసుకున్నారు. ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై ఇప్పటికే డీసీఎంఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

జ్వరంతో బాలిక మృతి

తిరుమలాయపాలెం, ఆగస్టు 29 : జ్వరంతో బాలిక మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల నాగేశ్వరరావు కూతురు మహన్య(6)కు రెండు రోజుల క్రితం జ్వరం వచ్చింది. దీంతో ఆర్‌ఎంపీ సలహా మేరకు బుధవారం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతుండగానే రక్తపు వాంతులతో బాలిక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా.. నాగేశ్వరరావుకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు కాగా.. మృతిచెందిన మహన్య రెండో కుమార్తె. మృతురాలి ఇంటిని జిల్లా వైద్యాధికారి సుబ్బారావు సందర్శించి వివరాలు సేకరించారు..

బాధిత కుటుంబానికి చేయూత

వైరాటౌన్, ఆగస్టు 29: ఇటీవల జ్వరంతో బాధపడుతూ మృతిచెందిన ఐదేళ్ల చిన్నారి సిద్దిక్ కుటుంబానికి మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గుడిమెట్ల రజిత రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

కొణిజర్ల, ఆగస్టు 29 : సామాజిక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక రంగాల్లో స్త్రీ, పురుష సమానత్వం కోసం ప్రగతిశీల మహిళా సంఘం పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మక్క పేర్కొన్నారు. కొణిజర్లలో సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్త్రీల ఆహార ఆరోగ్య భద్రతతోపాటూ విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుదల కోసం ఈ సంఘం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడంలో వైఫల్యం చెందారన్నారు. కార్యక్రమంలో ఆంగోతు శాంతి, మాధవి, బానోత్ మాలని, సూరబోయిన భూలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి ఇన్వర్టర్ వితరణ

ఇన్వర్టర్ అందజేస్తున్న దృశ్యం

వైరారూరల్, ఆగస్టు 29 : మండలంలోని సిరిపురం కేజీ వాస్తవ్యులు కందిబండ బాలమురళికృష్ణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి శైలజారాణి, కుమారులు రాకేశ్, రాజేశ్ గురువారం మధ్యాహ్నం గొల్లపూడిలోని అనాథాశ్రమానికి ఇన్వర్టర్ అందజేశారు. వృద్ధులకు పండ్లు అందజేస్తున్నారు. కౌసల్య, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలి

వైరాటౌన్, ఆగస్టు 29: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు. గురువారం మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏసీపీ రెహమాన్, తహసీల్దార్ శ్రీనివాసరావులకు వినతిపత్రం అందజేశారు.

రాజసాయి మందిరంలో అన్నదానం

పెనుబల్లి, ఆగస్టు 29 : మండలంలోని వీఎం.బంజరలో వేంచేసి ఉన్న శ్రీరాజసాయిమందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. పలువురు దాతలు అందించిన విరాళాలతో అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జన్నారెడ్డి విజయనరసింహారెడ్డి, భీమిరెడ్డి శ్యామల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నర్సరీ చట్టం నిబంధనలు పాటించాలి

జిల్లా ఉద్యాన శాఖాధికారి మధుసూదన్

మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన శాఖాధికారి మధుసూదన్

రఘునాథపాలెం, ఆగస్టు 29: నర్సరీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖాధికారి యంవీ మధుసూదన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన నర్సరీల నిర్వాహకులు, రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆమోదం పొందిన నర్సరీల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ ఏడీఏ కొంగల వెంకటేశ్వరరావు, ఉద్యాన అధికారి నగేశ్ పాల్గొన్నారు.

పా